teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక



పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
వినాయక చవితి శుభాకాంక్షలు



వినాయక చవితి సందర్భంగా నేడు పత్రికా కార్యాలయానికి సెలవు. కావున గురువారం సంచిక వెలువడదు. శుక్రవారం పునర్దర్శనం

ములుగు | సంపుటి : 04 | సంచిక : 82 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 27 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం

పెండింగ్ అప్లికేషన్ల క్లియర్ కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

దాఖలైన రిట్ పిటిషన్ డిస్మిస్



హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఆరేండ్లుగా పెండింగులోని ఉంచిన 9 లక్షల దరఖాస్తులకు మోక్షం లభించింది. సాదాబైనామాల కింద కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణలో నెలకొన్న న్యాయ పరమైన చిక్కులు తొలిగాయి. మంగళవారం హైకోర్టు పెండింగులో ఉన్న అప్లికేషన్లను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ చేసింది. వీటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్ ని డిస్మిస్ చేస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆర్వోఆర్ 1971, ఆర్వోఆర్ 2020 చట్టాల మధ్య నెలకొన్న టెక్నికల్ ఇష్యూస్ తో ఇన్నేండ్లుగా అపరిష్కృతంగా ఉన్నాయి. న్యాయపరమైన వివాదాలు తలెత్తుతాయని తెలిసి కూడా అప్పటి సీఎస్ సోమేష్ కుమార్

మిగతా 2 లో



## రాష్ట్రంలో యూరియా కష్టాలకు
# ఉపశమనం

తెలంగాణకు 8,100 మెట్రిక్ టన్నుల కేటాయింపు

4 రాష్ట్రాలకు 30 వేల మెట్రిక్ టన్నుల పంపిణీకి ఏర్పాట్లు

ఈ మేరకు కేంద్రం చర్యలు

తెలంగాణలో ఖరీఫ్ సీజన్ వేళ యూరియా కొరత తీవ్ర సంక్షోభాన్ని సృష్టిస్తోంది. రైతులు పంటలకు కీలకమైన ఈ ఎరువు కోసం గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారు. సరఫరా తక్కువ కావడంతో ధరలు పెరిగి బ్లాక్ మార్కెట్లకు తరలివెళ్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.






## ప్రభుత్వ ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్

టీచర్ల ప్రమోషన్ ప్రక్రియ పూర్తయినట్లు సర్కార్ వెల్లడి

4,454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

.. వివరాలు 2లో



## రాష్ట్ర ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రైబ్యూనల్ షాక్

ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ వచ్చే వరకు పనులు జరగద్దు

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపేయాలని ఆదేశాలు

.. వివరాలు 2లో

## స్థానిక ఎన్నికల ఏర్పాటు ప్రక్రియ స్పీడప్

తుది ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ కసరత్తు

స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ




02

## డ్రగ్స్ పై ఈగల్ టీం ఉక్కుపాదం

ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ కట్టడి

14 మంది విద్యార్థులను పరీక్షించగా 5 విద్యార్థులకు పాజిటివ్



.. వివరాలు 2లో



## సమస్యలు ఇక్కడ ఉంటే..

సీఎం, మంత్రులు ఢిల్లీ, బీహార్లోనా..?

ప్రభుత్వ తీరుపై ప్రశ్నించిన కేటీర్

ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్ట్



హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): రైతన్నలు ఇక్కడ రాష్ట్ర సీఎం, మంత్రులు ఎక్కడ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. సమస్యలు

మిగతా 2 లో

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే

## రాజకీయ సన్యాసం చేస్తా

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్



05



02

## బీహార్‌లో చిలికిన చిచ్చు

బీహార్‌తో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏంటి..?

బీహార్ ప్రజలను అవమానించి ఓట్లు అడగడానికి వస్తారా..

కర్రలతో తరిమి కొడతారు.. రేవంత్ రెడ్డికి పీకే హెచ్చరిక

రేవంత్ రెడ్డిపై ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు

## శాసనసభను రద్దు చేసి ఎన్నిలకు వెళ్దామా?

టీపీసీసీ చీఫ్ కు ఎంపీ రఘునందన్ రావు సవాల్

ఓట్ చోరీ ఉంటే అసదుద్దీన్ ఒవైసీని గెలవనిస్తామా?



హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ

మిగతా 2 లో



## ఛార్జిషీటు నుంచి పేరు తొలగించడం కుదరదు

హైకోర్టులో వాన్ పిక్ సంస్థకు చుక్కెదురు

.. వివరాలు 2లో

సాహితీ ఇన్‌ఫ్రా స్కామ్‌లో

## ఈడీ దూకుడు



02

ఫ్రీ లాంచ్ ఆఫర్ పేరుతో 800 కోట్లు వసూలు

రూ. 120 కోట్లు మళ్లింపు

రూ. 161 కోట్ల ఆస్తులు అటాచ్, డైరెక్టర్ అరెస్ట్

కేసు దర్యాప్తులో కీలక ముందడుగు




## బాలికపై అత్యాచారం కేసులో 50 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

నల్లగొండ పోక్సో POCSO కోర్టు సంచలన తీర్పు

# రాష్ట్రంలో యూరియా కష్టాలకు ఉపశమనం




న్యూ ఢిల్లీ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఖరీఫ్ సీజన్ వేళ యూరియా కొరత తీవ్ర సంక్షోభాన్ని సృష్టిస్తోంది. రైతులు పంటలకు కీలకమైన ఈ ఎరువు కోసం గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారు. సరఫరా తక్కువ కావడంతో ధరలు పెరిగి బ్లాక్ మార్కెట్లకు తరలివెళ్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఆరోపణలు, ఆయా జిల్లాల్లో అన్నదాతలు నిరసనలతో రోడ్డెక్కుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో యూరియా కొరతకు కారణం అసమర్థ కాంగ్రెస్ పాలనే కారణమంటూ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాటల తూటలు పేలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు 4 రాష్ట్రాలకు గాను 30,491 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో బీహార్‌కు 2,700, తెలంగాణకు 8,100, ఆంధ్రప్రదేశ్‌కు 10,800, ఒడిశాకు 8,891 మెట్రిక్ టన్నుల యూరియా యుద్ధప్రాతిపదికన వెళ్లనుంది. ఈ పరిణామంతో యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు కాస్త ఉపశమనం లభించనుంది.

## బీహార్‌లో చిలికిన చిచ్చు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): జన్ సూరజ్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసలు రేవంత్ రెడ్డి ఎవరని, బీహార్‌లో ఆయనకు ఏం పని అని ప్రశ్నించారు. ఆయన బీహార్‌లో ఎక్కడికి వెళ్లి అక్కడి ప్రజలు కర్రలతో తరిమి కొడుతారని అన్నారు. బీహార్ రాజకీయాల్లో రేవంత్ జోక్యాన్ని ప్రశాంత్ కిషోర్ తప్పుబట్టారు. 'అసలు రేవంత్ రెడ్డి ఎవరు..? బీహార్‌లో ఆయనకు ఏం పని..? బీహార్‌తో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటి..? రేవంత్ రెడ్డి స్థాయి ఏమిటి..? అని ప్రశాంత్ కిశోర్ ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి ఒకవైపు బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడుతూ.. మరోవైపు అదే బీహార్‌కు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రేవంత్ రెడ్డి వైఖరిపై పీకే తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు. బీహార్‌ను అవమానించే నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, ఇది రాహుల్‌గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని అంటూ రాహుల్‌గాంధీపై కూడా విమర్శలు చేశారు. ఓట్ల చోరీ అంటూ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని, తప్పుడు ఆరోపణలంటూ మోదీ.. రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారని, అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ నాటకాలని ఆరోపించారు.

## బాలికపై అత్యాచారం కేసులో 50 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

నల్గొండ, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): మైనర్ బాలికపై అత్యాచారం కేసులో సంచలన తీర్పు వెలువడింది. నిందితుడు మహ్మద్ కయ్యూమ్‌కు 50 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంగళవారం నల్లగొండ పోక్సో %ూాజుూా% కోర్టు ఇన్‌ఛార్జి రోజారమణి తీర్పు వెల్లడించారు. పోక్సో చట్టం కింద 20 సంవత్సరాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద మరో 20 సంవత్సరాలు, కిడ్నాప్ కేసుకుగానూ మరో పదేళ్లు మొత్తం 50 సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధిస్తున్నట్లు జడ్జి రోజారమణి ప్రకటించారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు కఠిన శిక్షలు అవసరం. ఈ తీర్పు సమాజానికి హెచ్చరికగా నిలవాలి అని ఆమె అభిప్రాయపడ్డారు.

**నేపథ్యం**

బాధిత బాలికపై లైంగిక దాడి జరిగినట్లు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో మహ్మద్ కయ్యూమ్ అనే వ్యక్తి మీద 2021లో కేసు నమోదైంది. 2022 నుంచి నల్లగొండ జిల్లా కోర్టులో విచారణ కొనసాగింది. వాదనలు, సాక్ష్యాలు, ఫోరెన్సిక్ ఆధారాల ఆధారంగా న్యాయమూర్తి నిందితుడిని దోషిగా తేల్చారు. ఈ కేసు తెలంగాణలో POCSO చట్టం కింద అత్యధిక శిక్ష విధించిన కేసులలో ఒకటిగా చరిత్రలో నిలిచే అవకాశం కనిపిస్తోంది.

**నమోదైన సెక్షన్లు**

366, 376(2)(i), 516(3), 506 IPC,సెక్షన్ 3 R/W 4 of POCSO Act, 2012,సెక్షన్ 3(2)(v), 3(2)(va) of SCs/STs (POA) Amendment Act, 2025. SC No.94/2022 కింద కేసు దాఖలై, నిందితుడిని రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరుస్తూ న్యాయపరమైన చర్యలు కొనసాగించారు.

## ఈ నెల 29న రాష్ట్ర కేబినెట్ సమావేశం



హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 29న సచివాలయంలోని 6వ అంతస్తులో మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ రామకృష్ణా రావు పాల్గొనున్నారు. అయితే, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కేబినెట్ భేటీలో చర్చించాల్సిన పలు అంశాలపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అజెండా అంశాలను సాధారణ పరిపాలన విభాగానికి పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ రామకృష్ణ రావు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. కేబినెట్‌లో ప్రధాన అజెండాగా జస్టిస్ చంద్రఘోష్ ఆధ్వర్యంలోని కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఆమోదించనున్నారు. అనంతరం ఆ రిపోర్టును అసెంబ్లీ సమావేశాల తొలి రోజే సభలో ప్రవేశపెట్టబోతున్నట్లుగా తెలుస్తోంది.

## తెలంగాణ ప్రజలకు సీఎం వినాయక చవితి శుభాకాంక్షలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడలా వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు.

## సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం



మొదటి పేజీ తరువాయి

తీసుకున్న నిర్ణయం. ఓ వైపు అప్లికేషన్లు తీసుకున్నారు. మరోవైపు వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చట్టంలోని అంశాలను తొలగించారు. దాంతో దాఖలైన కేసు ఇన్నాండ్లుగా నడిచింది. తాజాగా హైకోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం భూ భారతి చట్టం కింద వీటిని పరిష్కరించేందుకు ఎలాంటి చిక్కులు ఉండవు. ఐతే ఇప్పటికే సాదాబైనామా దరఖాస్తులను కొన్ని మండలాల్లో పరిశీలించారు. గ్రౌండ్ రిపోర్ట్ కూడా సిద్ధం చేయాలని సీసీఎల్ఏ మౌఖికంగా ఆదేశించారు. దాంతో రిపోర్ట్ ని రూపొందించేందుకు అవసరమైన వ్యవస్థను కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు రూపొందించారు.

**ఆరేండ్లుగా ఎదురుచూపులు**

గత ప్రభుత్వం 2020 అక్టోబరులో జీవో 112 ద్వారా సాదాబైనామాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులను స్వీకరించింది. 2020 అక్టోబరు 10 నుంచి 29 తేదీ వరకు 2,26,693 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత ఆర్వోఆర్ 2020 ని అమల్లోకి వచ్చింది. అందులో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం లేదు. ఐనా అది అమల్లోకి వచ్చిన తర్వాత 2020 అక్టోబరు 29 వరకు 6,74,201 అప్లికేషన్లు వచ్చాయి. అంటే 9 లక్షల వరకు వచ్చాయి. ఐతే ఆర్వోఆర్ 2020లో వీటి పరిష్కార మార్గాలను క్లోజ్ చేశారు. దాంతోనే ఎలా చేస్తారని, ఏ చట్టం ప్రకారం క్రమబద్ధీకరిస్తారంటూ కోర్టుకు వెళ్లారు. ఇప్పుడా సమస్య తలెత్తకుండా ఆర్వోఆర్ 2025లో పెండింగ్ దరఖాస్తుల వరకు ప్రొవిజన్ కల్పించారు. కొందరేమో సాదాబైనామాల దరఖాస్తులపై కోర్టులో కేసు ఉందని, స్టే ఆర్డర్ ఉన్నప్పుడు ఎలా చేస్తారంటూ వాదిస్తున్నారు. ఐతే ఆ కేసు చట్టంలో ఎలాంటి ప్రొవిజన్ లేనప్పుడు ఎలా చేస్తారన్న అంశంపైనే ఇప్పుడా అవకాశం కొత్త చట్టంలో కల్పిస్తున్నప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదని రెవెన్యూ నిపుణులు అంటున్నారు. స్టే వెకెట్ చేసిన తర్వాతే మొదలు పెట్టాలన్న అవసరం కూడా లేదంటున్నారు. దానికి తోడు 2020 అక్టోబరు 29 వరకు దాఖలైన 2.26 లక్షల దరఖాస్తుల పరిష్కారం ఎప్పుడైనా చేసే వీలున్నది. దానిపై ఎలాంటి పేచీ లేదని గుర్తు చేస్తున్నారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం ద్వారా దరఖాస్తుదారుల సహనాన్ని పరీక్షించడమేనంటున్నారు. ఆరేండ్లుగా భూ హక్కుల కోసం నిరీక్షిస్తున్నారు.

**5(ఎ), 5(బి) తొలగింపుతోనే సమస్య**

ఆర్వోఆర్ 1971 యాక్ట్ అమల్లోకి వచ్చినప్పుడు ఈ సాదాబైనామాలకు అవకాశం ఇవ్వొద్దని డిసైడ్ చేశారు. కానీ కొంత కాలానికి భాగ పంపకాలు, నోటి మాట, తెల్ల కాగితాల ద్వారా కొనుగోళ్లు తెలంగాణలో సాధారణమని జిల్లా కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదించారు. దాని ఫలితంగానే ఆర్వోఆర్ యాక్ట్ 1971లో 5 ఎ, 5 బి సెక్షన్లు తర్వాత అమెండ్మెంట్ చేశారు. 5ఎ ద్వారా అన్ రిజిస్టర్ డాక్యుమెంట్ల రెగ్యులరైజేషన్, వాటిపై 5బి కింద ఆర్డీవోకు అభ్యంతరాలు వ్యక్తం చేయడానికి నిర్దేశించారు. ఈ రెండు సెక్షన్లు 1989లో చేర్చడం గమనార్హం. దాంతో 1971-1989 మధ్య కాలంలో ప్రభుత్వం భూమి ఎట్లా సంక్రమించినా అది వాస్తవమైతే రికార్డులకు ఎక్కించాలని నిర్ణయించింది. ఆర్వోఆర్ 1971 యాక్టులో రూల్ పొజిషన్ లో తహశీల్దార్ కి దరఖాస్తు చేసుకుంటే విచారించారు. స్పీకింగ్ ఆర్డర్ ఇచ్చేవారు. ఆ ఆర్డర్ కాపీ విలువైనదిగా మారింది. ఐతే ఆర్వోఆర్ 2020లో ఈ రెండు సెక్షన్లను తొలగించారు. కానీ అప్లికేషన్లను మాత్రం స్వీకరించారు. ఏ చట్టం ప్రకారం క్రమబద్ధీకరిస్తారన్న ఫిర్యాదుతోనే కోర్టు స్టే విధించింది. ఐతే భూభారతి చట్టం ఆర్వోఆర్ 2025లో పెండింగులోని సాదాబైనామా అప్లికేషన్ల వరకు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు దాంతో స్టే వెకెట్ అయ్యింది.

## సాహితీ ఇన్‌ఫ్రా స్కామ్‌లో ఈడీ దూకుడు




హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): దీర్ఘ కాలంగా కొనసాగుతున్న సాహితీ ఇన్ ఫ్రా స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. మంగళవారం (ఆగస్టు 25) ఈ స్కామ్ లో డైరెక్టర్ పూర్ణచంద్రరావును అరెస్ట్ చేశారు ఈడీ అధికారులు. ఫ్రీ లాంచ్ ఆఫర్ పేరుతో కస్టమర్లను నిండా ముంచిన సాహితీ డైరెక్టర్‌ను అరెస్టు చేయడంతో కేసులో పురోగతి సాధించింది ఈడీ. సాహితీ ఇన్ ఫ్రా 700 మంది కస్టమర్ల నుంచి 800 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు గుర్తించారు ఈడీ అధికారులు. ఫ్రీలాంచ్ విల్లా, ఫ్లాట్ల పేరుతో భారీ మోసానికి తెరలేపింది సాహితీ సంస్థ. సాహితీ పేరుతో వసూలు చేసిన డబ్బులు మొత్తం రూ.120 కోట్లను డైరెక్టర్ పూర్ణచందర్ మళ్లించినట్లు తెలుస్తోంది. సాహితీ లక్ష్మీనారాయణ తో కలిసి 216 కోట్ల రూపాయలను షెల్ కంపెనీలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. 50 కోట్ల రూపాయలను హవాల రూపంలో మళ్లించారని ఛార్జిషీట్ లో పేర్కొన్నారు. సాహితీ ఇన్ ఫ్రా సంస్థ రూ.126 కోట్లతో 21 ప్రాపర్టీలను కొనుగోలు చేసింది. ఈ కేసులో ఇప్పటికే 161 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది ఈడీ. లేటెస్ట్ గా డైరెక్టర్ ను అరెస్టు చేయడంతో మరిన్ని ఆధారాలు సేకరించనుంది ఈడీ.

## శాసనసభను రద్దు చేసి ఎన్నిలకు వెళ్దామా?

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతున్నారు అప్పటివరకు వేచి ఉండటం వేస్ట్ ఉన్నపళంగా శాసనసభను రద్దు చేసి ఎన్నిలకు వెళ్దామా? అని అడిగారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి ఏది పడితే అది మాట్లాడటం సరికాదని అన్నారు. తాము ఓట్ చోరీ చేస్తే మీరు ఎనిమిది సీట్లలో ఎలా గెలిచారని ప్రశ్నించారు. అసలు ఓట్ చోరీ చేసే అవకాశమే ఉంటే అసదుద్దీన్ ఒవైసీని గెలవనిస్తామా? అని అన్నారు. అనవసర ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు దమ్ము ఉంటే కాంగ్రెస్ ఎంపీలు అందరూ రాజీనామా చేయండి. మేము కూడా ఎనిమిది మంది ఎంపీలం రాజీనామా చేస్తాం. కొత్త ఓటర్ లిస్ట్‌తో మళ్లీ ఎన్నికలకు వెళ్దాం అని సవాల్ చేశారు. బీజేపీని అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా? కుంటి సాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని హితవు పలికారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపంతోనే యూరియా కొరత ఏర్పడింది. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వచ్చింది? అని రఘునందన్‌రావు ప్రశ్నించారు.

## స్థానిక ఎన్నికల ఏర్పాటు ప్రక్రియ స్పీడప్




హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వంతో పాటు పార్టీలు సన్నద్ధం కావడంతో తాజాగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటు ప్రక్రియను స్పీడప్ చేసింది. ఎన్నికల నిర్వహణకు ముఖ్యమైన తుది ఓటర్ల జాబితా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ రాణి కుముదిని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 2న ప్రదర్శించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 28న గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 29న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 30న మండల స్థాయిలో ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. వాటిని పరిశీలించి పరిష్కరించనున్నారు. వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వినాయక చవితి పండుగ వేళ తెలంగాణలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో టీచర్ల ప్రమోషన్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిపింది. మొత్తం 4,454 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించబోతున్నట్లు పేర్కొంది. 880 మంది స్కూల్ అసిస్టెంట్స్‌కు, 811 మంది ఎస్జీటీలకు హెడ్ మాస్టర్లుగా ప్రమోషన్ కల్పించనుంది. 2,763 మంది ఎస్జీటీ లకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించనుంది. కాగా, ప్రస్తుతం విద్యాశాఖ సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. విద్యావ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని రేవంత్ రెడ్డి ఇప్పటికే పలుమార్లు చెప్పారు. ఇతరులకు ఇస్తే శాఖను పట్టించుకుంటారో లేదో అనే సందేహంతో తన వద్దే ఉంచుకున్నట్లు చెప్పారు. అటు పలు పాఠశాలల్లో రెగ్యులర్ హెచ్ఎం లేకపోవడంతో పలు సమస్యలు నెలకొంటున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## రాష్ట్ర ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రైబ్యూనల్ షాక్

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రైబ్యూనల్ బిగ్ షాకిచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో ప్రారంభించిన నారాయణపేట - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ వచ్చే వరకు స్పాట్‌లో ఎలాంటి పనులు చేపట్టరాదని మంగళవారం స్పష్టమైన ఆర్డర్స్ విడుదల చేసింది. కాగా, నారాయణపేట - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నారాయణపేట మరియు కొడంగల్ నియోజకవర్గాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించేలా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కానుకుర్తి రిజర్వాయర్ అత్యంత కీలకం కానుంది. ఆ రిజర్వాయర్‌ను రెండు దశల్లో నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కానుకుర్తి రిజర్వాయర్ ను నిర్మించి దాని సామర్థ్యాన్ని పెంచడం ద్వారా రెండు దశల్లో ఎత్తిపోతల పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నారాయణపేట, కొడంగల్, మక్తల్ ప్రాంతాల్లోని కరువు పీడిత భూములకు సాగునీరు అందించడం, కృష్ణా నది నుంచి నీటిని ఎత్తిపోసి ఆ ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని సర్కార్ యోచిస్తోంది. అయితే, నారాయణపేట - కొడంగల్ లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి అధికారులు సర్వే చేపట్టగా స్థానిక రైతులు తీవ్ర వ్యతిరేకిస్తున్న విషయం వదితమే.

## సమస్యలు ఇక్కడ ఉంటే..

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ఉంటే సీఎం, మంత్రులు ఢిల్లీ, బీహార్లోనా అంటూ ప్రశ్నించారు. బీహార్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓట్ అధికార్ యాత్రలో తెలంగాణ నాయకులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. రైతులు యూరియా కోసం తండ్లాతుంటే మీరు ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడికి ఎగిరిపోతారా అని ఫైర్ అయ్యారు. జాతీయ పార్టీలకు ఓట్లు, రాష్ట్ర ప్రజలకు పాట్లు అని పేర్కొన్నారు. యూరియా ఏదయా అంటే? కాంగ్రెస్ ఎంపీలు తేలేరు, బీజేపీ ఎంపీలు అడగనే అడగరు అని విమర్శించారు. వీటిని తెలంగాణ గమనిస్తున్నది తెలంగాణ ప్రశ్నిస్తున్నదని తెలిపారు. యూరియా కోసం లైన్‌లో నిలబడిన ఫోటోలను కేటీఆర్ ట్వీట్‌లో పోస్ట్ చేశారు. కాగా, బీహార్‌లో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓట్ అధికార్ యాత్రలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పాల్గొని రాహుల్ గాంధీకి సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకాటి శ్రీహరి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛార్జిషీటు నుంచి పేరు తొలగించడం కుదరదు

హైదరాబాద్, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టులో వాన్ పిక్ సంస్థకు చుక్కెదురైంది. జగన్ అక్రమ ఆస్తుల కేసులో దాఖలైన సీబీఐ ఛార్జిషీటులో తమ పేరును తొలగించాలని కోరుతూ వాన్ పిక్ సంస్థ హై కోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన కోర్టు ఛార్జిషీటు నుంచి తొలగించడం కుదరదని తెలిపింది. ప్రస్తుతం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నాంపల్లి సీబీఐ కోర్టులో ఉన్న విషయం తెలిసిందే. కాగా 2022 జులైలో వాన్ పిక్ ప్రాజెక్ట్ పిటిషన్ ను హైకోర్టు అనుమతించగా ఉన్నతస్థాయి న్యాయస్థానం మరోసారి పిటిషన్ పై విచారణ చేపట్టాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వాన్ పిక్ పిటిషన్ ను హైకోర్టు మరోసారి విచారించాలని ఆదేశించగా ప్రాజెక్టుపై వాదనలు విన్న హైకోర్టు పిటిషన్ ను కొట్టివేసింది.

# యూజీసీ పాఠ్యప్రణాళిక ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి. ఎస్.ఎఫ్.ఐ

**బిరెడ్డి జశ్వంత్ ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి**




హన్మకొండ, కేయూ ఆగష్టు 26 (తీన్మార్ న్యూస్): ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో అశాస్త్రీయమైన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ తీసుకొచ్చినటువంటి పాఠ్యప్రణాళిక ముసాయిదాను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ మాట్లాడుతూ ఏదైతే యుజిసి తీసుకొచ్చినటువంటి కరుకులం ముసాయిదా దేశ శాస్త్రీయ విద్యావ్యవస్థలో ఓ చీడపురుగుని సైంటిఫిక్ టెంపర్ పై దాడిని ఈ ముసాయిదా ఎన్నో శాస్త్రీయమైన ప్రయోగాలకు అధునాతన టెక్నాలజీకి దూరంగా కేవలం హిందూ పురాణాలలోని అంశాలను ఇప్పటి మారుతున్న ప్రపంచానికి సరిపోని పొంతన లేని విషయాలని బలవంతంగా యూజీసీ ద్వారా ఆర్ఎస్ఎస్ బిజెపి తన యొక్క ఆలోచన విధానాన్ని నవ యువన మెదడులోకి జోపించదల్చుతుందని విమర్శించారు. రసాయన శాస్త్రం ఆర్థిక శాస్త్రం భూగోళ గణిత ఆర్థిక ఇతర శాస్త్రాల పుస్తకాల్లోకి అశాస్త్రీయమైనటువంటి అకాడమిక్స్ను తీసుకురావడం ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తుంది. వెంటనే యూజీసీ తీసుకొచ్చినటువంటి పాఠ్య ప్రణాళిక ముసాయిదా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కమిటీ సభ్యులు ప్రశాంత్, నవీన్, ఓం ప్రకాష్, రాహుల్ సాయి కిరణ్, పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుకుందాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యంతో జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఏవో విశ్వ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ లో న్యాయ సేవల క్లినిక్



హనుమకొండ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వడ్డేపల్లి లోని సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ లో న్యాయ సేవల క్లినిక్ ప్రారంభించడం జరిగింది. ఈ న్యాయ సేవల క్లినిక్ లను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాలలో ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ వర్చువల్ కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మణ్ వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభి రామారావు వి.బి. నిర్మలా గీతాంబ మరియు వరంగల్, హనుమకొండ జిల్లాల ఇతర న్యాయమూర్తులు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్య శ్రీ, మాజీ సైనికులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలలో ఈ న్యాయ సేవలు క్లినిక్లను సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ న్యాయ సేవలకు క్లినిక్లను రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగపరచుకొని ఎటువంటి హక్కులను కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మాజీ సైనికులు, మాజీ ఉద్యోగులు వారికి ఎదురైన భూతగాదా, కుటుంబ సంబంధిత మరియు ఇతర క్రిమినల్, సివిల్ సంబంధ విషయాలలో ఎటువంటి న్యాయ సహాయం కావాలన్ననూ న్యాయ సేవల క్లినిక్లను సందర్శించి సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలాగీతాంబ, డాక్టర్ పట్టాభిరామరావు మాట్లాడుతూ "ఈ న్యాయ సేవల క్లినిక్ లో శిక్షణ పొందిన ప్యానెల్ న్యాయవాది మరియు పారా లీగాల్ వాలంటీర్లు ఇందిరా వైశాలి, వై.హనుకాంత్" సేవలను అందిస్తారని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**పేషంట్ల సౌకర్యార్థం వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**

**అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు.**





వరంగల్ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ఎంజీఎం ఆసుపత్రికు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షనే ధేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓ పి లో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టె (complaint box)

%లలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత పై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని వర్క్ షాప్ ప్రాంతంలో ప్రైవేట్ దుకాణాల వెండింగ్ జోన్ ఏర్పాటుకు కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. క్యాజువాలిటీకు అత్యవసరంగా పేషెంట్లకు తీసుకురావడానికి, తిరిగి వెళ్ళుటకు ఒకే దారి ఉన్నందున ప్రత్యామ్నాయంగా క్యాజువాలిటీ ముందు భాగంలో దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.వర్షాల వల్ల క్యాజువాలిటీకు వచ్చే రహదారిపై గుంతలను పరిశీలించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించి తక్షణమే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండ్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి**

**లోప పోషణ కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





హనుమకొండ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టనిచోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను డిడబ్ల్యూవో, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీ ఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ ఫోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**శాయంపేట తహసీల్దార్ కార్యాలయంలో ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండల తహసీల్దార్ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, అందులో ఎన్నిటిని ఆమోదించారని, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని, ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని, ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులకు అధికారులు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): 25 ఏజెన్సీ ఏరియాలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు పీఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ పథకంలో భాగంగా గిరిజనులను చైతన్యపరిచి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు ఇతర అధికారులతో పీఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి తీసుకోవలసిన కార్యాచరణ పై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారుల చేత పిఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ కి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియా పరిధిలోని మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్న 19 మండలాలలోని 134 గ్రామాలలో పిఎం ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ ఉత్కర్ష అభియాన్ పథకం పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా స్థాయి అధికారులకు హైదరాబాదులోని నిమ్స్ మిక్ (ఎన్ ఐ ఎన్ ఎస్ ఎం ఈ) కేంద్రంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం అందించడం జరిగిందని, జిల్లాస్థాయి కమిటీ సభ్యులు మండల స్థాయిలో బ్లాకుల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ అందించి ఆ గ్రామాలలోని ప్రజలకు వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అవగాహన కల్పించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఆ గ్రామాలలోని గిరిజనులకు విద్య, వైద్యం, రూరల్ డెవలప్మెంట్, ఐ సి డి ఎస్, ఫారెస్ట్, జల్ జీవన్ మిషన్, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా గ్రామాలలో చేపట్టవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ప్రజలందరికీ ఆ శాఖల ద్వారా వారు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. మండలం లెవెల్ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి గిరిజనులకు ఈ పథకాల గురించి అవగాహన కల్పించి ఆ గ్రామంలోని పెద్దలను గిరిజనులను ఒకచోట చేర్చి గ్రామసభలో ఆ గిరిజనులకు కావలసిన మౌలిక వసతులు ముఖ్యంగా విద్యా వైద్యం, మంచినీటి సౌకర్యం, కరెంటు, గ్రామంలోని రోడ్లు, అటవీ శాఖ సంబంధించిన పోడు పట్టాలు, గిరిజన సంక్షేమ శాఖ, రూరల్ డెవలప్మెంట్ ద్వారా వారికి కావలసిన సంక్షేమ పథకాలు, గిరిజన రైతులకు జల్ జీవన్ మిషన్ ద్వారా కావలసిన సదుపాయాలు ఇతర పథకాల గురించి వారికి అవగాహన కలిగించాలని అన్నారు. ప్రతి శాఖల అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొని ఎక్కువ శాతం గిరిజనులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగేలా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, డీఈవో నాగలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు, ఐ సి డి ఎస్ పిడి స్వర్ణలత లేనినా, ఆర్డబ్ల్యూఎస్ డీఈ హరిలాల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# పీహెచ్సీకి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలం శేఖరం బంజర గ్రామంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పర్యవేక్షించి, రోగుల రికార్డులు, రిజిస్టర్లు, ఔషధ నిల్వలు, వ్యాక్సిన్ భద్రత, ల్యాబ్ సదుపాయాలను నిశితంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ , ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సమయానికి మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. గర్భిణీలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సేవలలో ఎలాంటి లోపం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రత, మందుల పంపిణీ, హాజరు రికార్డులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వ్యాక్సిన్ నిల్వ ఫ్రీజర్‌ను స్వయంగా పరిశీలించి కోల్డ్‌చెయిన్ సక్రమంగా నిర్వహించబడుతోందో లేదో తనిఖీ చేశారు. టీకా భద్రత విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా భవనంలోని పైకప్పు స్లాబ్ లీకేజీ సమస్యను గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నమ్మకమైన వైద్యసేవల కేంద్రంగా మారాలని, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్యసేవలను మరింత విశ్వాసంతో వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా, జిల్లాలో ఆరోగ్య సేవల మెరుగుదలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రాథమిక వైద్య సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డాక్టర్ కృష్ణకుమారి, పి హెచ్ ఓ శ్రీనివాస్, ఎల్ టి శృతి, స్టాఫ్ నర్స్ రాములమ్మ, ఫార్మాసిస్ట్ లలిత, మెడికల్ అసిస్టెంట్ సుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

### జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

---

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




ములుగు జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏ ఈ ఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు పింఛన్ కిట్ల పంపిణీ

### అర్హులకు సరైన సమయంలో సులువుగా పెన్షన్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం సెట్లు 167 జిల్లాకు మంజూరయ్యాయని ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు. లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో DRDO వసంత , APD నూరొద్దీన్ , DPM పెన్షన్స్ A సతీష్ , గిరి బాబు, ఆన్లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ , పోస్టల్ డిపార్ట్మెంట్ ASP కృష్ణ , నవీన్, Ch. భాస్కర్ , బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు

---

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం



జనగామ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలు జలజీవ రాశులకు కలిగిస్తున్నందున భక్తులు వినాయక చవితి పండుగ మట్టి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరేందుకు వివిధ ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియోగించరాదని తద్వారా పర్యావరణ పరిరక్షణకు నష్టం వాటిల్లుతుందని రంగు రంగుల విగ్రహాలు నిమజ్జనంలో విష రసాయనాలు వెదజల్లడం ద్వారా జల కాలుష్యాన్ని పెంచుతాయని, తద్వారా జల జీవరాశులు అంతరించిపోతాయి అన్నారు. మట్టి ప్రతిమలను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదామన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా

### ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ (TLM)ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ (TLM)ను పరిశీలించారు. ఈ TLM మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్‌ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం అన్ని పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు. ప్రజలందరూ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ప్రతిష్ఠలో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## జిల్లా రైతు సోదరులకు వ్యవసాయ శాఖ వారి విజ్ఞప్తి



ములుగు జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): గత సంవత్సరము ఈ సమయానికి ములుగు జిల్లాలో 10 వేల 20 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయటం జరిగిందని, ఈ సంవత్సరము 10 వేల 720 మెట్రిక్ టన్ను సరఫరా చేయటం జరిగిందని మంగళ వారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచనలు మేరకు ములుగు జిల్లాకి 27వ తారీకు నాడు 500 మెట్రిక్ టన్నులు, 31వ తారీకు నాడు మరొక 500 మెట్లు యూరియా సరఫరా చేయబడుతుంది. అదేవిధంగా సెప్టెంబర్ మాసానికి కావలసినటువంటి 4,000 మెట్రిక్ టన్లు ములుగు జిల్లాలో రైతు సోదరులకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయటం జరిగింది. కావున రైతు సోదరులు ఎవరూ కూడా యూరియా కొరకు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాము.

## గణపతి మండపాల దగ్గర కరెంటు జాగ్రత్తలు పాటించాలి



కొత్తపల్లి గోరి, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని అన్ని గ్రామాలలోని వినాయక మండపాల దగ్గర కరెంటుతో జాగ్రత్తలు వహించాలని, లైన్మెన్ ఎనాగంటి కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండపాల దగ్గర అత్యవసరమైన ఏదైనా సమస్య ఉంటే స్థానికంగా ఉన్న సబ్ స్టేషన్ గాని విద్యుత్ అధికారులకు గాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. వర్షాలు అధికంగా పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాల దగ్గరికి కానీ ట్రాన్సఫార్మల దగ్గరికి కానీ ఎవరు కూడా వెళ్లకూడదని తెలియజేస్తున్నాము.

## కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు**





కన్నాయిగూడెం, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో హెచ్డీఎఫ్సీ మరియు వృత్తి ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రీకృత అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లా కలెక్టర్ దివాకర్ మరియు హెచ్డీఎఫ్సీ నుండి రీజినల్ లీడ్ అమిత్ నాందేవ్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు జోనల్ హెడ్ కరుణాకర్ రెడ్డి, క్లస్టర్ హెడ్ రాజేష్ అరెలి, హెచ్డీఎఫ్సీ సీఎస్ఆర్ మేనేజర్ ఆసియా, ఇతర అధికారులు వృత్తి నుండి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరిధర్ గౌడ్,సీనియర్ మేనేజర్ తహసీన, వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు మేనేజర్ మధుకర్ మరియు ఇతర సిబ్బంది, మండల వ్యవసాయాధికారి మహేష్ మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట నారాయణ, ఎంపీడీఓ సాజిద, ఇతర మండల అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం ద్వారా మండలంలో 14 గ్రామాల రైతులు సుమారు రెండు వందల మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఐపీఎం పద్ధతిలో పంటలు పండించటం మరియు బయోరిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేసి రైతులకు బయోలాజికల్ ఫెర్టిలైజర్ మరియు పెస్టిసైడ్ అందించటంతో పాటు భూమి ఆరోగ్యం పంట ఆరోగ్యం రైతుల ఆరోగ్యం పెంపొందించటానికి ఈ ప్రాజెక్ట్ ఉపయోగించబడుతుంది.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**ప్రతి పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**స్టూడెంట్ డైరీ నిర్వహించాలి**

**కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**



జనగామ జిల్లా, ఆగస్టు 26 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యం లో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటు, వినయ విధేయలతో సేవా గుణం అలవర్చుకుంటు విద్యతో పాటు క్రీడలు లో పాల్గొనేలా చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విజేత గా నిలవాలన్నారు. దిక్సూచి క్రింద 8 అంశాలని ప్రణాళికా బద్దంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలన్నారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థికి

ఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటివారితో అవగాహనతో మాట్లాడేలా కృషి చేయాలన్నారు.

సమాజంలో మహిళలు, వృద్దులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు. ప్రతి విద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలన్నారు. క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాథలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాల కు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాథలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటో కు తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు. అంతకు ముందు జిల్లాను %చీూూ% లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా



కరీంనగర్, ఆగష్టు 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతో గెలిచారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలపై ప్రజలు కాంగ్రెస్ నేతలను జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందని కామెంట్ చేశారు. తప్పుడు హామీలతో అధికారంలోకి జనాన్ని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని ఫైర్ అయ్యారు. మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మొహం చాటేశారని ఆరోపించారు. పింఛన్లను పెంచుతామని చెప్పి నమ్మించి నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి ఊసే లేదని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, తులం బంగారం, స్కూటీలు ఎక్కడ రేవంత్ రెడ్డి అని బండి సంజయ్ ప్రశ్నించారు.

**గజినీ మూవీ గుర్తుకొస్తుంది.**

అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా గ్రామ పంచాయతీయలకు నయా పైసా ఇవ్వని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని బండి సంజయ్ అన్నారు. దొంగ ఓట్లపై మాట్లాడుతున్న కాంగ్రెస్ లీడర్లు జగిత్యాలలో సీట్ల చోరీ గురించి మాట్లాడాలని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను పదవి నుంచి దిగిపోయినప్పుడు ఇదే మహేశ్ కుమార్ గౌడ్ ఓ బీసీగా స్పందించానని అన్నాడని నేడు అదే వ్యక్తి తాను బీసీ కాదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. పీసీసీ చీఫ్ను చూస్తే తనకు గజినీ మూవీ గుర్తుకొస్తుందని సెటైర్లు వేశారు. వార్డు మెంబర్గా కూడా గెలవని మహేశ్ కుమార్ గౌడ్, దొంగ ఓట్లు అంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను అవమానించారని కామెంట్ చేశారు. అదేవిధంగా 8 నియోజవర్గ ప్రజలకు కూడా క్షమపణలు చెప్పాలన్నారు. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. ఇక కరీంనగర్లో ఒక్కో మైనారిటీ ఇంట్లో 200 ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వమంటే ముస్లింకు రిజర్వేషన్లు ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. ఉప రాష్ట్రపతిగా ఓ బీసీని నిలబెడితే ఒడగొట్టేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని అన్నారు. ఓడిపోయే దగ్గర రెడ్డిని నిలబెడతారా అని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ 8 ఎంపీ సీట్లను గెలిస్తే కర్నాటక, హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ ఎలా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఓటు చోరీ చేసినట్టైతే తెలంగాణలోనూ మేమే అధికారంలో రావాలి కాదా అని బండి సంజయ్ కామెంట్ చేశారు.

**టోపీలు పెట్టుకుని కాంగ్రెస్ నేతల డ్రామాలు**

ఎన్నికలు ఉన్నా లేకపోయినా హిందూ ధర్మం కోసం నిలబడతామని బండి సంజయ్ అన్నారు. సనాతన ధర్మం కోసం బీజేపీ పోరాటం చేస్తోందని తెలిపారు. భైంసాలో పేద హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెస్ నేతలు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. మాది దేవుళ్ల పార్టీ మీది బిచ్చపు బతుకు అంటూ ఫైర్ అయ్యారు. హిందువుల పండుగలకు గుళ్లలో సౌండ్ పెట్టొద్దని చెప్పడం దుర్మార్గమని అన్నారు. యూపీఏ హయాంలోనే దేశంలోకి పెద్ద ఎత్తున రోహింగ్యాలు వచ్చారని, టోపీలు పెట్టుకుని డ్రామాలు చేసేది కాంగ్రెస్ నేతలు కాదా అని బండి సంజయ్ మండిపడ్డారు.

# డ్రగ్స్ పై “ఈగల్ టీం” ఉక్కుపాదం





హైదరాబాద్, ఆగష్టు 26 (తీన్మార్ న్యూస్): డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేస్తోంది ఈగల్ టీం. అందులో ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అనుక్షణం పర్యవేక్షిస్తున్నారు నార్కొటిక్ అధికారులు. అయినప్పటికీ డ్రగ్స్ వినియోగం మాత్రం తగ్గడం లేదు. అధికారుల కళ్లు గప్పి ఎక్కడో ఓ చోట డ్రగ్స్ వాడకం జరుగుతూనే ఉంది. లేటెస్ట్ గా సోమవారం తెలంగాణ యాంటీ నార్కొటిక్ డీసీపీ సైదులు ఆధ్వర్యంలో ఈగల్ టీమ్ కుత్బుల్లాపూర్ బహదూర్ పల్లిలో మహీంద్రా యూనివర్సిటీ లో తనిఖీలు చేసింది. పక్కా సమాచారంతో యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని తనిఖీలు చేపట్టారు తెలంగాణ యాంటీ నార్కోటిక్ అధికారులు. 14 మంది విద్యార్థులను పరీక్షించగా అందులో ఐదుగురు విద్యార్థులకు పాజిటివ్ వచ్చింది. 50 మంది విద్యార్థులను దర్యాప్తు చేస్తున్నారు. జీడిమెట్ల, సూరారంలోని శివాలయం కాలనీలో దాడి చేసిన ఈగల్ టీం నలుగురు నేవెళ్ల టంగ్ బ్రమ్, అంబటి గణేశ్, బూస శివకుమార్, మహమ్మద్ ఆషర్ జావెద్ ఖాన్ ను అరెస్ట్ చేశారు అధికారులు. వారి నుంచి 1.15 కిలోల గంజా, 47 గ్రాముల OG వీడ్, డ్రగ్ ప్యాకింగ్ మెటీరియల్, వెయింగ్ మిషన్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మల్నాడు రెస్టారెంట్ కేసు దర్యాప్తులో భాగంగా శ్రీ మారుతి కొరియర్స్ ఫ్రాంఛైజీ అయిన రాజేష్ ఎంటర్ప్రైజెస్ ద్వారా డ్రగ్ పార్శిల్స్ బుక్ చేసుకున్నట్లు గుర్తించారు. ఢిల్లీ, బీదర్ నుంచి డ్రగ్స్ ఆర్డర్ చేసినట్లు గుర్తించారు అధికారులు. నైజీరియన్ డ్రగ్ సరఫరాదారుడిగా నిక్ అనే వ్యక్తి మహీంద్రా యూనివర్సిటీలోని భాస్కర్, దినేష్ అనే విద్యార్థులుతో సంబంధం పెట్టుకుని MDMA టాబ్లెట్లు కొనుగోలు చేసి ఇతర విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈగల్ రైడింగ్ లిస్టులో సింబయాసిస్ కాలేజ్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, గురునానక్ ఇంజినీరింగ్ కాలేజ్, చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, IIIT బాసరా, JNTU జోగిపేట, ICFAI, ఉస్మానియా యూనివర్సిటీ లు ఉన్నవి.

# భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు





ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాఃతకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.


# గణపతి సర్వశక్తులకు అధిపతి


## అందుకే ఆయనకు తొలిపూజ

కాణిపాకం : గణపతి సర్వవిద్యాధి దేవతగా, వేదకాలం నుండి ఆరాధనలందుకుంటున్న దైవం, వేదాలలో స్తుతించబడి, గణాలకు అధిపతియై, శబ్దాలకు రాజుగా, ప్రణవ స్వరూపుడై శబ్దబ్రహ్మగా జ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు.సృష్టి ఆదిలో దేవతా గణాల ప్రారంభం కంటే ముందే గణనాథునితో సృష్టి ప్రారంభించినట్లు వినాయక పురాణం తదితర పురాణాలు మనకి సూచిస్తున్నాయి. సృష్టి ప్రారంభానికి ముందు ఒకప్పుడు అమ్మవారు రాక్షసులతో యుద్ధం చేస్తున్నది. ఇంకా మనుషులే పుట్టకముందు అన్నమాట. అమ్మవారు పరమేశ్వరుణ్ణి తలచుకొన్నది. ఆయన అక్కడ ఉన్నారు. వారి చూపులు కలసినవి. ఆ చూపుల కలయికకి విఘ్నేశ్వరుడు పుట్టాడు. అంతటి పూర్వుడాయన. ఆయన పేరు మహాగణపతి. ఆ మహాగణపతి అవతారాలనే ఇప్పుడు మనం ప్రతి కల్పంలోనూ పూజిస్తున్నాం. సమస్త మంత్రాలలోను శక్తికి కారణాలైన బీజాక్షరాలన్నింటిలోకి ముందుగా ఉచ్చరించేదే 'ఓంకారం' అందుచేత ఈ గణపతిని ఓంకార స్వరూపుడిగా వర్ణించారు. విఘ్ననిర్మూలనకై అవతరించి మంగళ స్వరూపుడై సకల మానవాళికి ఆరాధ్యమూర్తియై నిలిచాడు. మహాశక్తి అయిన పార్వతీదేవికి 'ద్వారపాలకుడుగా'గణపతిని పెట్టినట్టు మన పురాణగాథ, దీనిలో అంతరార్థం ఏమిటంటే? మూలాధారంలో కుండలినీశక్తి యోగనిద్రలో ఉంటుంది అని, ఈ కుండలిని శక్తియే మహాశక్తి .అ మూలాధారంలో కుండలిని శక్తిని మేల్కొలపడానికి ప్రవేశించే ద్వారం వద్దనే గణపతి కావలిగా ఉన్నాడు. అంటే గణపతి బీజాక్షరంతో మూలాధారాన్ని చైతన్యవంతం చేస్తే శక్తిని మేల్కొల్పటం సాధ్యపడు తుంది. భక్తులకు సకల శుభాలను చేకూర్చే వినాయకుడు తాను భక్తుల పాలిట కల్పతరువు అని సూచించకనే సూచిస్తూ ఉంటాడు! ఆయన భంగిమలను కాస్త గమనిస్తే అవుననే అనిపిస్తుంది. చాలా ప్రతిమలలో వినాయకుడు తన ఎడమ కాలుని ముడుచుకుని, కుడిపాదాన్ని కిందకి ఉంచి కనిపిస్తాడు. దీనినే యోగ శాస్త్రంలో లలితాసనం అంటారు. సాక్షాత్తూ జ్ఞానానికి ప్రతిబింబమైన లలితాదేవి కూడా ఈ ఆసనంలోనే కనిపిస్తుంది. భారతీయ ప్రతిమలలో ఇది కాస్త అరుదైనప్పటికీ, బౌద్ధానికి సంబంధించిన ఎన్నో శిల్పాలు ఈ ఆసనాన్ని సూచిస్తుంటాయి. ఒక పక్క ప్రశాంతంగా ఉంటూనే అవసరమైనప్పుడు ఎలాంటి కార్యాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే తత్వానికి ఈ ఆసనాన్ని ప్రతీకగా భావిస్తారు. కర్మయోగులకు



ఈ రెండూ అవసరమే కదా! ఒక పక్క జీవితంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే, మనసుని స్థిరంగా నిలుపుకోగలడమే మానవులకి నిజమైన సవాలు. తాను అలాంటి స్థితిలో ఉన్నానని గణేశుడు చెప్పకనే చెబుతున్నాడు. తనను కొలిచే భక్తుల విఘ్నాలను తొలగించి వారిని కూడా పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాడు. అందుకనే భక్తులు ఎక్కువగా లలితాసనంలో ఉన్న వినాయకునికే పూజలు చేస్తుంటారు.








# గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

కాణిపాకంలో వరసిద్ది వినాయకుడు ముంబై సిద్ది వినాయకుడి ఆలయం

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది.మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని



మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖిల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ నియ పూజలు జరుపుతుంటారు.

# టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు బంపర్ ఆఫర్

## ఆసియా కప్ మ్యాచ్‌లకు 'ఫ్రీ ఎంట్రీ'




టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. 2025 హాకీ ఆసియా కప్ టోర్నమెంట్‌కు ఉచితంగా పాసులు పొందే అవకాశం దక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మకమైన టోర్నీకి ఈసారి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఆగస్టు 29న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 7న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. ఈ మ్యాచ్‌లన్నీ బిహార్ వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీకి అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పించాలని హాకీ ఇండియా నిర్ణయించింది. బిహార్‌లోని రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో ఆసియా కప్ మ్యాచ్‌లు జరుగుతాయి. దేశంలో హాకీకి మరింత ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో హాకీ ఇండియా ఫ్రీ ఎంట్రీ కల్పించనుంది. ఈ మేరకు అభిమానులు వెబ్‌సైట్ ద్వారా ఆసియా మ్యాచ్‌లకు ఉచిత పాసులు పొందవచ్చని హాకీ ఇండియా పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాసెస్ ముగిసిన తర్వాత, ఎంట్రీ లభించిన అభిమానులకు వర్చువల్ టికెట్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. అభిమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రక్రియను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. పురుషుల ఆసియా కప్ టోర్నీని రాజ్‌గిర్‌లో నిర్వహించడం భారత హాకీకి ఒక చరిత్రాత్మకం అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తుర్కి అన్నారు. అలాగే ప్రతి అభిమాని ఈ జర్నీలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కుటుంబాలు, విద్యార్థులు, యువ ఆటగాళ్లు ప్రపంచ స్థాయి హాకీని ప్రోత్సహించడానికే ఫ్రీ ఎంట్రీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ముఖ్య అదే అని చెప్పారు. అలాగే దేశంలో హాకీ క్రీడను ప్రోత్సహించడానికి తామెంతో కృషి చేస్తామని అన్నారు. ఇది ఒక ఆట మాత్రమే కాదని, ఇది ఒక క్రీడా సంబరం అని పేర్కొన్నారు. 2026 హాకీ వరల్డ్?కప్? టోర్నమెంట్ కూడా క్వాలిఫయర్ రౌండ్?లోనే జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆసియా కప్?లో విజేతగా నిలిచిన జట్టుకు 2026 వరల్డ్?కప్?నకు నేరుగా అర్హత లభిస్తుంది. ఈ టోర్నీలో మెత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు. అయితే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఒమన్ జట్లు కూడా పాల్గొనాల్సి ఉంది. అయితే ఇటీవల భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్ టోర్నీ నుంచి వైదొలిగింది. పాకిస్థాన్ జట్టు భారత్?కు వచ్చి ఇక్కడ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, పాక్ భద్రతా కారణాలు సాకుగా చూపించి టోర్నీ నుంచి స్వయంగా వైదొలిగింది. భారత్ వాళ్లను ఎప్పుడూ తిరస్కరించకపోయినా, పాకిస్థాన్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని రీసెంట్?గా హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ కుమార్ టిర్కీ తెలిపారు. ఆసియా కప్ కోసం 18 మంది సభ్యుల జట్టును భారత్ ప్రకటించింది. స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్ జట్టుకు కెప్టెన్సీన్‌గా వ్యవహరించనున్నాడు.



## బంగారు పతకం కైవసం చేసుకున్న మీరాబాయి చాను


టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత మీరాబాయి చాను కామన్ వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో భాగంగా ఆమె సోమవారం మొత్తం 193 కిలోల (84 కిలోలు ం 109 కిలోలు) బరువును ఎత్తింది. టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను మీరాబాయి చాను బద్దలు కొట్టింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. 84 కిలోల తన ప్రారంభ స్నాచ్ ప్రయత్నంలో మీరాబాయి కాస్త అసౌకర్యానికి గురైంది. ఆమె కుడి మోకాలిలో నొప్పి రావడంతో ఇబ్బందిపడింది. కానీ ఆమె తన పట్టువిడవకుండా రెండో ప్రయత్నంలో దీన్ని క్లియర్ చేసింది. అయితే 89 కిలోల మూడో ప్రయత్నంలో ఆమె విఫలమైంది. తదుపరి ప్రయత్నంలో ఆమె క్లీన్ అండ్ జెర్క్‌లో ఏకంగా 105 కిలోల బరువును ఎత్తింది. తరువాత దాన్ని109 కిలోలకు పెంచింది. అయితే 113 కిలోల చివరి ప్రయత్నాన్ని ఆమె పూర్తి చేయలేకపోయింది. అయితే టోటల్, స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ రికార్డులను బద్దలుగొట్టిన ఆమె గోల్డ్?ను కైవసం చేసుకుంది. మలేషియా క్రీడాకారిణి ఐరీన్ హెన్రీ 161 కిలోలు (73 కిలోలు ం 88 కిలోలు) ఎత్తి రజతం గెలుచుకుంది. వేల్స్? క్రీడాకారిణి నికోల్ రాబర్ట్స్150 కిలోలు ఎత్తి (70 కిలోలు ం 80 కిలోలు) కాంస్యం సాధించింది. 31 ఏళ్ల మీరాబాయి పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన తర్వాత 49 కిలోల విభాగం నుంచి దిగువకు వచ్చింది. అయితే ఇకపై ఈ విభాగం ఒలింపిక్స్‌లో కనిపించదు. మీరాబాయి చాను గత ఆగస్టులో పారిస్ ఒలింపిక్స్‌లో 4వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె మళ్లీ పోటీపడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 48 కిలోల వెయిట్?లిఫ్ట్? విభాగంలో ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సహా 2 కామన్వెల్త్ గేమ్స్ పతకాలు గెలుచుకుంది. అయితే ఆమె 2018 నుంచి ఈ విభాగంలో పోటీ పడలేదు. ఇంగ్లాండ్ వేదికగా 2022 ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను భారత్‌కు బంగారు పతకం అందించింది. 49 కిలోల విభాగంలో స్టార్ వెయిట్ లిఫ్టర్ 201 కేజీల బరువు ఎత్తి అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించింది. కాగా చానుపై హాలీవుడ్ స్టార్, 'థోర్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్రిస్ హేమ్స్‌వర్త్ ప్రశంసలు కురిపించారు. ఇందుకు ఆమె యోగ్యురాలు అంటూ కొనియాడారు. పసిడి పతకం సాధించిన అనంతరం చాను ఇందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విటర్ ఖాతాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బరువులు ఎత్తడాన్ని ఉద్దేశిస్తూ సౌరభ్ సిన్హా అనే యూజర్ ఆమె ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ, 'థోర్ తన సుత్తిని వదులుకునే సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశాడు. దాన్ని క్రిస్ హేమ్స్‌వర్త్ ట్విటర్ ఖాతాకు ట్యాగ్ చేశాడు. కాగా దీనిపై హాలీవుడ్ స్టార్ స్పందిస్తూ, సిక్కింకు చెందిన చానును ప్రశంసించారు. 'ఆమె యోగ్యురాలు. కంగ్రాట్స్ సైఖోమ్. నువ్వో లెజెండ్' అంటూ ట్వీట్ చేశారు. థోర్ సినిమాల్లో ప్రత్యేకమైన సుత్తితో హేమ్స్‌వర్త్ కనిపించిన విషయం తెలిసిందే. ఆ సుత్తిని ఎత్తగల ప్రత్యేక శక్తులు అతడికే ఉంటాయి.

## ఇద్దరిని రిలీజ్ చేయనున్న బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 18 ఛాంపియన్స్ అయిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వచ్చే సీజన్‌కు ముందు తమ ఆటగాళ్లలో చాలా మందిని నిలుపుకోవడం ఖాయం. అయితే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇద్దరు ఆటగాళ్లను నిలుపుకోలేకపోతుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్రత్యామ్నాయంగా వచ్చే ఆటగాళ్లను తదుపరి సీజన్ కోసం నిలుపుకోవచ్చు. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన ఆటగాళ్లను జట్టులో నిలుపుకోలేరు. ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను తీసుకువచ్చింది. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ ముప్పు కారణంగా ఐపీఎల్ 2025 కొన్ని వారాల పాటు వాయిదా పడింది. ఫలితంగా, జాకబ్ బెథెల్, లుంగి న్గిడి ఫైనల్ మ్యాచ్‌లకు అందుబాటులో లేరు. ఇంతలో, ఆర్‌సీబీ ఇద్దరు తాత్కాలిక ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసింది. ఐపీఎల్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో ఆర్‌సీబీ తరపున ఆడిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజ్జరబానీని కూడా జట్టు నుంచి తొలగించనున్నారు. ఎందుకంటే, ముజ్జరబానీని తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపిక చేశారు. అతన్ని నిలుపుకోలేరు. స్వదేశానికి తిరిగి వచ్చిన జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్ టిమ్ సీఫెర్ట్‌ను ఆర్‌సీబీ ఎంపిక చేసింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఎంపికైన సీఫెర్ట్‌ను జట్టులో నిలుపుకోలేరు. అందువల్ల, ఆర్‌సీబీ వచ్చే సీజన్‌కు బ్లెస్సింగ్ ముజారబాని, టిమ్ సీఫెర్ట్‌లను నిలుపుకోలేకపోతుంది.


## ఒక్కసారి కాదు, రెండుసార్లు భారత్‌ను చిత్తుగా ఓడిస్తాం

### పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ సంచలన ప్రకటన




హారిస్ రవూఫ్ పేరు వినగానే క్రికెట్ ఫ్యాన్స్‌కు గుర్తుకు వచ్చేది ఫాస్ట్ బౌలింగ్‌తో మైదానంలో అతను చేసే హల్చల్. 2025 ఆసియా కప్‌నకు ముందు భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే బిగ్ మ్యాచ్ కోసం ప్రపంచం అంతా ఎదురుచూస్తోన్న సమయంలో.. రవూఫ్ సంచలన ప్రకటన చేశాడు. దీంతో భారత్, పాక్ మ్యాచ్ ఉత్సాహాన్ని మరింత హీటెక్కించిందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు మాత్రం నెటిజన్లు తీవ్రంగా ఈ బౌలర్‌పై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ మాటల యుద్ధానికి దిగాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, ఆసియా కప్ సమయంలో భారత్‌పై పాకిస్తాన్ రెండు మ్యాచ్‌లలో (ఒకటి గ్రూప్ దశలో, మరొకటి నాకౌట్ దశలో) ఆడగల అవకాశాల గురించి ఒక అభిమాని రవూఫ్‌ను అడిగాడు. ఏమాత్రం సంకోచించకుండా, అతను " రెండూ మావే, ఇన్షా అల్లాహ్" అని బదులిచ్చాడు. రవూఫ్ స్పందించిన తీరు చూస్తే, భారత్‌తో రెండు మ్యాచ్‌ల్లో తలపడితే మ్యాచ్‌ను సులభంగా గెలుస్తామని అతను భావిస్తున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. కానీ చరిత్ర ఎవరికీ అందరికీ తెలిసిందే. గత కొన్ని పెద్ద టోర్నమెంట్లలో, పాకిస్తాన్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి సందర్భంలోనూ జట్టు అవమానానికి గురైంది. ఇటువంటి పరిస్థితిలో, భారతదేశంపై హారిస్ రవూఫ్ ఆత్మవిశ్వాసం కాదు, హారిస్ రవూఫ్ ఆటతీరు ఫలితాన్ని నిర్ణయిస్తుంది. బంగ్లాదేశ్ జట్టుపై ఇటీవల నిరాశపరిచిన సిరీస్ ఓటమి తర్వాత ఈ టోర్నమెంట్‌లోకి పాక్ ప్రవేశిస్తోంది. దీని కారణంగా వారి నైతికత తక్కువగా ఉంది. మరోవైపు, భారత జట్టు శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ వంటి స్టార్లతో కూడిన బలమైన జట్టుతో వస్తోంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియాను ఓడించడం పాకిస్తాన్‌కు అంత సులభం కాదు. దీని కోసం వారికి మొత్తం జట్టు ఆటగాళ్ల నుంచి 100 శాతం ప్రయత్నాలు అవసరం. 2025 ఆసియా కప్ గ్రూప్ దశలో, భారతదేశం సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్ వర్సెస్ పాకిస్తాన్ జట్లు, సెప్టెంబర్ 19న ఒమన్‌తో తలపడనున్నాయి. ప్రతి గ్రూప్ నుంచి 2 జట్లు సూపర్ 4 కి అర్హత సాధిస్తాయి. కాబట్టి భారత్ వర్సెస్ పాకిస్తాన్ మళ్ళీ ఆడటం చూసే అవకాశం ఉంది. రెండు జట్లు బాగా రాణిస్తే, ఈ రెండు జట్లు సెప్టెంబర్ 28 న జరిగే ఫైనల్లో కూడా ఒకదానితో ఒకటి తలపడవచ్చు. చారిత్రాత్మకంగా ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లలో పాకిస్తాన్‌పై భారత జట్టు మెరుగైన జట్టుగా నిలిచింది. బహుళ-జాతీయ టోర్నమెంట్లలో చాలా మెరుగైన రికార్డును కలిగి ఉంది. ఆసియా కప్‌లో భారత్ 19 మ్యాచ్‌లలో 10 గెలిచింది. పాకిస్తాన్ 6 గెలిచింది. 3 మ్యాచ్‌లు రద్దు అయ్యాయి. కాబట్టి, ఈసారి బలమైన భారత జట్టును సవాలు చేయడానికి పాకిస్తాన్‌కు ఆత్మవిశ్వాసం కంటే ఎక్కువ ప్రదర్శన అవసరం. గత ఏడాది కాలంగా భారత్ అద్భుతంగా ఆడింది. కాబట్టి, భారత జట్టు పూర్తి విశ్వాసంతో మైదానంలోకి దిగుతుందని గమనించాలి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ గెలిచిన తర్వాత పాకిస్తాన్ జట్టు నైతికత చాలా ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, హారిస్ రౌఫ్ ప్రకటన సరైనదో కాదో మ్యాచ్ తర్వాతే తెలుస్తుంది.

## లేడీ పోలీస్ ఆఫీసర్‌కి ఫుల్ ఫ్యాన్ ఫాలోయింగ్



జైపూర్ క్రీడాకారులు క్రీడా పోటీలలో నిరంతరం బంగారు పతకాలు సాధిస్తున్నారు. జైపూర్‌కు చెందిన కచ్నార్ చౌదరి రీసెంట్‌గా చెన్నైలో జరుగుతున్న సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో 15.75 మీటర్ల దూరంతో షాట్‌పుట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు ఆమె రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె ఆట మరింత మెరుగుపడింది. అయితే, ఆమె ఇంకా తన అత్యుత్తమ ప్రతిభను సాధించలేకపోయింది. ఇది ఆమెను ఒలింపిక్స్ రేసులో ఉంచుతుంది. కాచ్నార్ కాకుండా రాజస్థాన్‌కు చెందిన నలుగురు క్రీడాకారులు సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. అమెరికాలో జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలలో, కచ్నార్ చౌదరి షాట్‌పుట్‌లో 14.98 మీటర్లతో స్వర్ణం , డిస్కస్ త్రోలో రజత పతకాన్ని గెలుచుకున్నారు. రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కచ్నార్ 18.41 మీటర్ల జాతీయ రికార్డు కంటే కేవలం 3.5 మీటర్ల వెనుకబడి బంగారు పతకాన్ని కూడా గెలుచుకుంది. కచ్నార్ వరుసగా రెండుసార్లు ప్రపంచ పోలీస్ క్రీడలలో పతకాలు సాధించింది. ప్రపంచ పోలీస్ క్రీడల్లో 70 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. దీనితో పాటు అమెరికాలోని అలబామాలోని బర్మింగ్‌హామ్‌లో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్‌లో కచ్నార్ చౌదరి బంగారు పతకం గెలుచుకున్నారు. కచ్నార్ చౌదరి తన షాట్‌పుట్ ఆటను 9 సంవత్సరాల క్రితం ప్రారంభించారు, అప్పటి నుండి ఆమె అనేక పోటీలలో బంగారు , వెండి పతకాలను గెలుచుకుంది. కచ్నార్ చౌదరి తండ్రి పరేష్ చౌదరి కూడా షాట్‌పుట్ , డిస్కస్ త్రోయర్. చెన్నైలో జరిగిన సీనియర్ నేషనల్ ఇంటర్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల షాట్‌పుట్ ఈవెంట్‌లో సీనియర్ విభాగంలో కచ్నార్ చౌదరికి ఇది మొదటి బంగారు పతకం. ఈ పోటీలో ఆమె తన రెండవ ప్రయత్నంలో 15.41 మీటర్లు నాల్గవ ప్రయత్నంలో 15.75 మీటర్ల దూరం ప్రయాణించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె ముంబైలోని రిలయన్స్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. కచ్నార్ చౌదరికి 19 సంవత్సరాల వయసులో రైల్వేస్‌లో ఉద్యోగం వచ్చింది. దీని తర్వాత ఆమె రాజస్థాన్ పోలీస్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ పోలీస్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. భారతదేశంలో వివిధ దేశాలలో జరిగిన పోలీస్ గేమ్స్ వంటి అనేక పోటీలలో ఆమె అనేక పతకాలు గెలుచుకుంది. కచ్నార్ చౌదరి ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కూడా బంగారు పతకం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో నిరంతరం పతకాలు సాధించడం ద్వారా, కచ్నార్ రాజస్థాన్ పోలీస్ పేరును ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిస్తోంది. ఆమెను అనేకసార్లు సత్కరించారు. క్రీడలతో పాటు, కచ్నార్ చౌదరి చదువులో కూడా టాపర్‌గా నిలిచింది. ఆమె 12వ తరగతిలో 90% మార్కులు సాధించి బిఎ, ఎంఎ (ఇంగ్లీష్)లో ఫస్ట్ డివిజన్ సాధించింది. ప్రస్తుతం కచ్నార్ ఎల్‌ఎల్‌బి చదువుతోంది. క్రీడలను చదువుతో సమతుల్యం చేసుకోవడం చాలా కష్టమని కచ్నార్ చౌదరి అంటున్నారు. క్రీడలు , చదువు రెండింటిలోనూ విజయం సాధించాలంటే నిరంతరం కష్టపడి పనిచేయాలి. 1999 మే 17న చురు జిల్లాలోని సుజన్‌గఢ్ పట్టణంలో జన్మించారు. కచ్నార్ చౌదరి తల్లి అనితా సింగ్ తండ్రి పరేష్ చౌదరి రాజస్థాన్ విద్యా శాఖలో పనిచేస్తున్నారు. కచ్నార్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 1.76 లక్షల మంది, యూట్యూబ్‌లో 1 లక్ష మంది. ఫేస్‌బుక్‌లో 3.09 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. తన తొలి అంతర్జాతీయ క్రీడను 19 సంవత్సరాల వయసులో ఆడింది, అక్కడ ఆమె రాజస్థాన్ నుండి షాట్ పుట్‌లో అతి పిన్న వయస్కురాలైన అథ్లెట్. కచ్నర్ తన షాట్ పుట్ ఆట కోసం వివిధ ప్రదేశాలలో శిక్షణ పొందింది. ఆమె జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోచ్ వీరేంద్ర పూనియాతో కలిసి చాలా కాలం పాటు ప్రాక్టీస్ చేసింది. కచ్నర్ చౌదరి ఇప్పటివరకు 2024లో ఇంటర్-స్టేట్ నేషనల్‌లో షాట్‌పుట్‌లో 16.76 మీటర్లు చేసింది, ఇది ఆమె వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన. 18 సంవత్సరాల వయస్సు నుండి, కచ్నర్ చౌదరి అనేక టోర్నమెంట్లలో బంగారు పతకాలు గెలుచుకుంది. ఆమె ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు , ఓపెన్ నేషనల్ గేమ్స్‌లో బంగారు , వెండి పతకాలు గెలుచుకుంది. 2016లో జరిగిన జూనియర్ నేషనల్ యూత్ నేషనల్‌లో కచ్నర్ బంగారు పతకాలు గెలుచుకుంది. 2018లో గౌహతిలో జరిగిన జాతీయ అంతర్-రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలుచుకుంది. ఆమె 2019లో దక్షిణాసియా క్రీడలలో కాంస్య పతకాన్ని, 32వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది కాకుండా, కచ్నార్ అనేక ఓపెన్ టోర్నమెంట్లలో బంగారు , వెండి పతకాలను గెలుచుకున్నాడు.

# వెంకటేశ్‌తో మరో సినిమాకు వివి వినాయక్ యత్నం



టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉ ఒడనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉ ఒదని భావిస్తున్నారు.




# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్

అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.




# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి

క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పూ లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా

హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉ ంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.



## పరమ్ సుందరి...విమర్శలకు జాన్వీ చెక్ పెట్టిందలా!

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463